ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 14 మార్చి, 2025 | పేజీలు : 08

# ‘ములుగు’లో ఇవిఎం గోదాం పరిశీలన



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఉన్న ఈవీఎం గోదాములను అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, ఎన్నికల సంఘానికి సమగ్ర నివేదికను పంపిస్తున్నామని తెలిపారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవిఎం గదులను, అక్కడ భద్రత ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ భాస్కర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనగామ ఎస్ఎస్కెలో..
# డయాలసిస్ సేవలు ప్రారంభం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ పట్టణంలోని ప్రముఖ హాస్పటల్ ఎస్ఎస్కేలో గురువారం డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలాజి, జనగామ ఎంసీహెచ్ పూర్వ సూపరిండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజులు డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించి ఇక నుండి జనగామలో డయాలసిస్ పేషంట్లకు అతి తక్కువ ధరలలో సేవలు అందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎస్కే హాస్పటల్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ గొల్లెపల్లి కృష్ణ మాట్లాడుతూ జనగామలో ఆధునాతన పద్దతిలో ఎస్ఎస్కే హాస్పటల్ నందు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. కార్డియాలజీ సేవలు ఇప్పటికే అందిస్తుండగా నూతనంగా డయాలసిస్ ప్రారంభించామని, త్వరలోనే క్యాథలాక్ సేవలు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీధర్, ఝాన్సి, పట్టణ పుర ప్రముఖులు మేడ శ్రీనివాస్, నర్సింగరావు, కందుకూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాల కోసం
# స్థల పరిశీలన



**ప్రజాపక్షం/ హుస్నాబాద్:** హుస్నాబాద్ నియోజకవర్గానికి మంజూరైన నూతన ఇంజనీరింగ్‌కళాశాలకోసం స్థల పరిశీలన జరిగింది. పట్టణ పరిదిలోని అనువైన స్థలం కోసం గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టరు మనుచౌదరి, శాతవాహన వైస్ చాన్స్‌లర్లు ఉమేశ్‌కుమార్‌తో కలిసి మండల పరిదిలోని జిల్లెలగడ్డ సోషల్‌వెల్ఫేర్ పాఠశాలసమీపంలోని ,ఉమ్మాపూర్ గ్రామంలోని మహాసముద్రంగండి ప్రాంతంలోని కళాశాలకు అనువైన దాదాను 10 నుండి 15 ఎకరాల ప్రభుత్వ స్థలంను అధికారుల గురువారం పరిశిలించారు. కళాశాలకు అన్ని విధాలుగా అనువైన ప్రాంతంను, స్థలంను ఎంపిక చేస్తామని కలెక్టర్ తెలిపారు. అర్‌డివో రామూర్తి, తహశీల్దార్ రవిందర్‌రెడ్డి, యునివర్సిటి బృందం పాల్గోన్నారు.

# చెరువులు నింపరా ?



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** కాయ కష్టం చేసి, నోటి కాడికి వచ్చే బుక్క ఎండి పోవడం బాధాకరమని, మం డలంలోని బండ్లగూడెం గ్రామానికి చెందిన, రైతు చల్లా వెంకట్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నాకు ఉన్న అటు వంటి 2 ఎకరాల భూమిని లో, వరినాటు వేశాను. ఇప్పటివ రకు వరి పంట పొలానికి, బోరు ద్వారా నీరు అందేది. గత కొద్ది రోజుల నుండి, కరెంటు ఎద్దడితో, చెరు వులలోని ఉన్న, భూగర్భ జలాలు ఎండిపోయి, వరి పంట పొట్ట వచ్చేసరికి, ఎండి పోవడం దురదృష్ట కరమని వారు చాలా బాధపడ్డారు. గత బీ ఆర్ఎస్ ప్రభుత్వంలో, 24 గంటల కరెంటు ఇచ్చి, వరి పంట పొలాలకు సాగునీరు అందేలా ప్రభుత్వం అందజేసిందని వారు తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే, రైతులకు అన్ని కష్టాలే వచ్చాయని, రాత్రి వేళలో కరెంటు ఇచ్చి, కరెంటు ఎప్పుడు వస్తుందో పోతుందో తెలియకుండా, తెలియడం లేదని, రైతులకు సరిపడా కరెంటు సరఫరా చేసి ఆదుకోవాలని వారు అన్నారు. రిజర్వాయర్ల ద్వారా, మండలంలోని బండ్లగూడెంలోని, కొత్త చెరువుకు, కాలువ ద్వారా, నిర్నింపి, బోర్లు ఎండి పోకుండా, భూగర్భ జలాలు అందుతాయని వారికి తెలిపారు. ఇప్పటికైనా ప్రభు త్వం పట్టించుకోని, రైతులకు పంట పొలాలకు సాగునీరందేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**మాజీ ఉప ముఖ్యమంత్రి,**
**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే**
**కడియం శ్రీహరి**



**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** ఈ నెల 16న నిర్వహించే బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్స్ లో ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల నుండి సీఎం సభ జనసమీకరణ పై గ్రామాల వారిగా వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకున్న ఏకైక స్వార్థం నియోజకవర్గ అభివృద్దే నని, నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఎల్లప్పుడూ తాపత్రయపడతానని అన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధి కోసం 800 కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. నియోజకవర్గ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకువచ్చి ఈ 800 కోట్ల అభివృద్ధి పనులకు శం కుస్థాపనలు చేపించడంతోపాటు, నియోజకవర్గంలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు తీసుకోవడం కోసమే లక్ష్యంగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు మీ అందరి సహకారం ఉండాలని కోరారు.



వివరాలు మెయిన్‌లో...

# సరస్వతీ పుష్కరాల పనులు వేగిరం

## ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేయాలి



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయాలని, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రావుల సదానందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని సిరిపురం గ్రామంలో, సిపిఐ పార్టీ సమావేశం సిపిఐ గ్రామ కార్యదర్శి మోటకూరు శ్రీను ఆధ్వర్యంలో జరిగింది. సమావేశానికి మండల కార్యదర్శి రావుల సదానందం ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి, ఆసరా పెన్షన్ అందజేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని వారు తెలిపారు. గ్రామాలలోని సమస్యలకు, సిపిఐ పార్టీ అండగా ఉంటుందని, అన్యాయాలు జరగకుండా, అనునిత్యం పార్టీ పోరాటం చేస్తుందని వారు తెలిపారు. సిపిఐ పార్టీ అభివృద్ధి పై గ్రామాలలోని పార్టీ కార్యకర్తలు నడుము బిగించి ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. గ్రామశాఖ జనరల్ సెక్రెటరీగా, బంద్రు సిద్ధులు, జాయింట్ సెక్రెటరీ, గ్యార శేఖర్ గా ఎన్నుకున్నారు.బండ వెంకన్న, బర్ల రాజు, బండ రామచంద్రం, బర్ల మల్లేష్, చీటకూరు సుధాకర్, మూటకూర్ నాగరాజు, దుర్గి బాబు, సిహెచ్ స్వామి, గణేష్, గండి విజయ్ కుమార్, గంపల పరుశరాములు, పొట్టేళ్ల యాదగిరి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని వడ్డే గూడెం గ్రామానికి చెందిన కుక్కల రాజు అనారోగ్యంతో మృతిచెందడంతో మృతుల కుటుంబానికి ఆర్టీసీ డ్రైవర్ పుట్టాపూరి సంతోష్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ రాజు చిన్నతనంలో మృతిచెందడం బాధాకరమని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల రైస్ అందజేశానన్నారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన చిన్నతాపీ మేస్త్రీ సంధి వెంకటేశ్వర్లు అకాలమరణం చెందడంతో వారి కుటుంబానికి కూడా 25 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సదయ్యగౌడ్, సది ఎల్లయ్య పాల్గొన్నారు.

## గణపురం పాఠశాలలో హోలీ వేడుకలు

**ప్రజాపక్షం/గణపురం:**మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో హోలి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి గౌడ్ హోలీ విశిష్టతను వివరించారు. ఉపాధ్యాయులు కే.కుమారస్వామి, జిదేవేంద్ర, కే.జలెందర్, ఎం.శ్రీధర్, డి.చంద్రమౌళి, జి.స్వర్ణలత, జి.అనుష పాల్గొన్నారు.

## పంట ఎండిపోతోంది..బోరు వేస్తే అడ్డుకుంటున్నారు!



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** బావిలో నీరు అడుగంటడంతో వరి పంట ఎండిపోతుందని బోరు వేస్తుంటే ఓ పోలీసు అండతో వారి కుటుంబం అడ్డుకుంటున్నారని వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన గుండెల్లి సుదర్శన్ సులోచన దంపతులు మీడియాతో మాట్లాడారు. వారు తెలిపిన వివరాల మేరకు వీరికి గ్రామ శివారులో సుమారు 30గుంటల వ్యవసాయ భూమి ఉంది. అందులో వరిపంట వేయగా, బావిలో నీరు అడుగంటిపోయింది. పంట ఎండిపోతుండటంతో వేరే మార్గం లేక బోరు వేయాలని నిర్ణయించుకున్నారు. బోరు వేస్తుంటే కొంత దూరంలో భూమి గల ఓ పోలీసు కుటుంబ సభ్యులు అడ్డుకుని దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. గతంలో వీరి బావి సమీపంలోనే పోలీసు కుటుంబీకులు మూడు బోర్లు వేసుకున్నారని తెలిపారు. అప్పుడు తాము అభ్యంతరం తెలుపలేదని, తాము బోరు వేస్తుంటే ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ అంశంపై మండల తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌కు ఫిర్యాదు చేయగా నేడు రెవెన్యూ సిబ్బందితో వచ్చి విచారణ చేపడుతానని చెప్పినట్లు తెలిపారు.

## చౌళ్లపల్లి పాఠశాలకు బెంచీలు బహుకరణ



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలంలోని చౌళ్ళపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు సీడ్ వర్క్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ (యుఎస్ అగ్రీ సీడ్స్) యాజమాన్యం స్థానిక మాజీ సర్పంచ్ కంచ రవి కుమార్ ఆధ్వర్యంలో బెంచీలు బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్, ఉపాధ్యాయ బృందం సీడ్ కంపెనీ యాజమాన్య బృందాన్ని ఘనంగా సన్మానించారు.. సన్మాన గ్రహీతలలో సీడ్ కంపెనీ సీఈఓ వెంకట్రాం, ఆర్ అండ్ డి ప్రెసిడెంట్ రాజేందర్ సింగ్ మహల్, ఎస్ జి ప్రెసిడెంట్ గన్ శ్యామ్ చంద్ర సింగ్, బిల్డెన్ ఫర్ మెసేజ్, సత్యనారాయణలకు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలకు బెంచీలు అందించి విద్యార్థుల చదువుకు పరోక్షంగా సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మోరే రాజు ,ఏ లాలాజీ ,ఏ మోహన్ రావు, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఉద్యమకారుడు 'సాతూరి వెంకన్న'కు పరామర్శ



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన దళిత,బహుజన తొలి తరం ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుడు సాతూరి వెంకన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు.బుధవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలకంటి దయాకర్, మేకల చేరాలు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం,సాతురి వెంకన్నను వారి స్వగృహంలో కలిసి 50 కేజీల బియ్యాన్ని అందజేసి ఆయనను పరామర్శించారు.ఈ సందర్బంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలమకంటి దయాకర్ మాట్లాడుతూ సాతురి వెంకన్న ఎమ్మార్పీఎస్ తొలితరం ఉద్యమకారుడిగా దళిత హక్కులు,సాధికారత కోసం,సామాజిక,ఆర్థికంగా వెనుకబడిన మాదిగల కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగల సామాజిక న్యాయం కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొంటూనే, మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనేక ఉద్యమాల్లో పాల్గొని అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలకంటి దయాకర్,మేకల చేరాలు,అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం,నియోజకవర్గ సెక్రటరీ గొర్రె థామస్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బల్దియా పరిధిలో పన్నుల వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలని సీడీఎంఏ డాక్టర్ టీకే శ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పన్నుల మాఫీ తగ్గింపు వడ్డీ రాయితీ రిబెట్ అవకాశాలు ఉండవని పన్నులు చెల్లించాలన్నారు. రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్లు అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా బల్దియా ప్రధాన కార్యాలయం నుంచి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొని ఇప్పటి వరకు జరిగిన పన్ను వసూళ్ల పురోగతిని సీడీఎంఏకు వివరించారు. సీడీఎంఏ మాట్లాడుతూ.. ఈనెల 31 లోగా వంద శాతం పన్ను వసూళ్లు జరిగే చర్యలు తీసుకోవాలన్నారు. నగర ప్రజలు వెంటనే పన్నులు చెల్లించాలని సుదీర్ఘ కాలంగా పన్నులు చెల్లించని వారికి ఇప్పటికే అధికారులు సిబ్బంది రెడ్ నోటీసులు అందచేశారని కావున వెంటనే పన్నులు చెల్లించాలని లేనిపక్షంలో 48 గంటల్లో రెసిడెన్షియల్, కమర్షియల్ కు సంబంధించిన ప్రాపర్టీలను జప్తు చేస్తామన్నారు. డిప్యూటీ కమిషనర్ రవీందర్ యాదవ్, ప్రసన్నరాణి పాల్గొన్నారు.

## నేటి నుంచి కొమ్మాల జాతర ప్రారంభం

**ప్రజాపక్షం/గీసుకొండ:** గీసుకొండ మండలంలోని కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. హోలీ పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణం చుట్టూ గోవిందా నామ స్మరణతో ఒంటె, గుర్రం, ఏనుగు రూపాల్లో ఏర్పాటుచేసిన ఎడ్ల బండ్లపై పెట్టి భక్తి శ్రద్ధలతో డప్పు చప్పుళ్లు, కోలాట నృత్యాలతో గుట్ట చుట్టూ తిరుగుతూ మొక్కులు చెల్లించుకుంటారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఫౌండర్ ఛైర్మన్ చక్రవర్తుల శ్రీనివాసచార్యులు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ కడారి రాజు తెలిపారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ఆదేశాల మేరకు 500 మంది పోలీసులు, సీసీ కెమెరాలు, డ్రోన్లతో బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు మామునూరు ఏసీపీ తిరుపతి తెలిపారు. పరకాల, నర్సంపేట నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఎం, ఎంసీపీఐ పార్టీల నాయకులు భారీ ప్రభలతో తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించనున్నారు. కాగా గీసుకొండ మండలంలో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వర్గాలుగా ఏర్పడి పోటా పోటీగా కాంగ్రెస్ నుంచి ప్రభలు కడుతుండటంతో జాతరలో ఏం జరుగుతోందనని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. గరుడ వాహన సేవ కార్యక్రమాన్ని గురువారం అర్చకులు రామచార్యులు, విష్ణు, ఫణిలు నిర్వహించారు. నేడు జాతరకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, బీజేపీ ఇన్‌ఛార్జి పగడాల కాళీప్రసాద్ రానున్నారు.

## తురక కాశీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ముస్లిం తెగలలో అత్యంత వెనుకబడి పేదరికంలో మగ్గుతున్న తురక కాశోళ్ల అభివృద్ధికై ప్రత్యేక నిధి కేటాయించాలని తుర్కకాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముస్లిం తెగలలోని అత్యంత వెనుకబడిన తెగ తురక కాశోల్లు. వీరు బండలు కొట్టడమే చేతి వృత్తినే నమ్ముకుని లక్షల కుటుంబాలు ఆర్థికంగా, విద్య, వైద్యం, రాజకీయ, సామాజిక న్యాయం అందక దుర్భరమైన స్థితిలో జీవనం కొనసాగిస్తున్నారు. తమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించి రానున్న బడ్జెట్ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు అందరూ చర్చించి కాసోల్ల అభివృద్ధికై రూ. 1000 కోట్ల ప్రత్యేక నిధి కేటాయించి ఆర్థికపరమైన సాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## నాలుగో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరసన

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నదునూరి రఘు ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలు నాలుగో రోజుకు చేరినవి. ఈ సందర్భంగా నిరసన బృందానికి దుండి కుమార్ ముదిరాజ్, పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి న్యాతని ప్రవీణ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రఘు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మాదిగల రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెడతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని మాకు న్యాయం చేస్తారని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం.. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు నాగెల్లి రాజు, మాదిగ హక్కుల పోరాట సంఘ నాయకులు పాల్గొన్నారు..

## అరుణాచల క్షేత్రంలో చల్లా దంపతులు



**ప్రజాపక్షం/పరకాల :** తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల క్షేత్రంలో అగ్నిలింగ రూపంలో అవతరించిన ఆ పరమేశ్వరుడిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు దర్శించుకున్నారు.మొదటగా గిరి ప్రదక్షణ చేసి అనంతరం స్వామీ వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..పంచభూతలింగ క్షేత్రాలలో ఒకటిగా అరుణాచలంలో అగ్నిలింగ రూపంలో వెలసిన ఆ పరమేశ్వరుడిని ధరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ పరమశివుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

## ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : తెలంగాణ రాష్ట్ర శాసన మండల సభ్యురాలు కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా పోచం మైదాన్ జంక్షన్ లో వద్దిరాజు రవిచంద్ర యువసేన, జాగృతి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సుమారు 300 మందికి ఆలు బిర్యాని పంపిణీ చేయడం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్‌చే కేక్ కట్ చేపించి వృద్ధులు వికలాంగులు బాటసారులకి, ఆటో డ్రైవర్లకు, మున్సిపల్ వర్కర్లకి ఆలు బిర్యాని, కేక్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు రాణి,సందీప్, నాగపూరి రమేష్, బబ్లు, సిరిమల్ల కిరణ్, సామల అజయ్ కుమార్, పసునూటి సుమన్ కుమార్, శ్రీనివాస్, రాజు మాజ్, రబ్బానీ, సుకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో వ్యవసాయానికి 20శాతం నిధులు కేటాయించాలి

### ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్




ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి: సమాజ మనుగడలో ప్రధాన భూమిక పోషిస్తున్న వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ, పాలకులు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్స హిస్తూ రైతుల సంక్షేమాన్ని విస్మరించడం ఆందోళన కలిగిస్తున్నదని,రైతుల వ్యవసాయాన్ని ప్రోత్సహించేం దుకు రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20 శాతం నిధులు కేటా యించాలని ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దా రపు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నప్ప టికీ, వ్యవసాయ ఉత్పత్తులతో మనిషి బ్రతుకుతున్నప్ప టికీ పాలకులకు మాత్రం రైతుల వ్యవసాయంపై పట్టింపు లేదన్నారు. పైగా ఆరుగాలం కష్టించి పండిం చిన పంటలను మధ్య దళారులు వ్యాపారులు సిండికేట్ అయి దోచుకుంటున్న పండిన పంటలకు సరైన ధర రాక తెచ్చిన అప్పులు తీరక అనేక అవస్థలు పడుతున్న రైతుల గోసలు ప్రభుత్వాలకు పట్టడం లేదన్నారు. రైతుల భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి తమ నైజాన్ని తేట తెల్లం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న సన్నకారు రైతుల వ్యవసాయానికి ప్రోత్సాహకాలు ప్రక టించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు సబ్సిడీలు మాఫీలు ఇస్తున్నారని, ఈ క్రమంలో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయి ఆత్మహత్యలు చేసుకుంటూ రైతు కుటుంబాలు దిక్కులేని పరిస్థితిలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవే దన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో చెప్పినట్లు రైతులకు ఇచ్చిన హామీల అమలుకు ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ, రైతులందరికీ రైతు భరోసా, పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్నలకు క్వింటాకు వెయ్యి రూపాయల తగ్గకుండా బోనస్, 55 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు 5000 రూపాయల పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐకెఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు, జిల్లా నాయకులు నాగెల్లి కొంరయ్య, ఐతం నగేష్, సింగతి మల్లికార్జున్, కేశెట్టి సదానందం, గోనె రాంచందర్, బిడిమె సురేందర్ తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

ప్రజాపక్షం/మంగపేట : మండలంలోని అకినేపల్లి మల్లారం లో నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన అభయాంజ నేయ స్వామి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. పురోహితులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, వెంకట రమణ దంపతులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి కృష్ణారెడ్డి భార్గవ్ దాట్ల సుబ్బరాజు, భూమా రంగారావు, గుమ్మడి బాపయ్య గంగాధర్ రెడ్డి, మాధవ రెడ్డి, అకినేపల్లి మల్లారం టి.కొత్తగూడెం జంట గ్రామాల భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కృత్రిమ రంగులు వద్దు.. సహజ రంగులే ముద్దు

ప్రజాపక్షం/మరిపెడ: కృత్రిమ రంగులు వద్దు, సహజ రంగులే ముద్దు అని జనవిజ్ఞాన వేదిక మరిపెడ మండల కమిటి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బయ గాని రామ్మోహన్, అయినాల నవీన్‌కుమార్ అన్నారు. జెవివి మహబూబాబాద్ జిల్లా కమిటి సభకారంతో సహజ రంగులతో పవిత్ర హోలి జరుపుకుందామని, హోలి పర్వదినం సహజ రంగులతో జాలీగా పర్యావర ణాన్ని కాపాడుతూ జరుపుకుందామని అన్నారు. దేశంలో ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత ఉంటుందని, ప్రకృతిలో లభించే ఆకులు నీటిలో కలిపి ఔషధాలుగా మనల్ని ఆరోగ్యవంతులుగా చేస్తుందని అన్నారు. జెవివి మహబూబాబాద్ జిల్లా గౌరవాధ్యక్షులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ మంగపతిరావు మాట్లాడుతూ ప్రకృతిలో ఔషధ గుణాలున్న ఆకులు, సహజ రంగులతో హోలీ ఆడడం ఆరోగ్యకరమన్నారు. వ్యాసరచన, ప్రసంగం పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ విభాగాధి పతి యాకన్న, మరిపెడ మండల చెకుముకి కన్వీనర్ సుభాన్, ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌విఎంలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

ప్రజాపక్షం/మహాదేవపూర్: జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని ఎస్ఎస్‌విఎం పాఠశాలలో గురు వారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.విద్యార్థులుఉపాధ్యాయులుగా అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు.పాఠశాల ప్రధానో పాధ్యాయురాలుగా ప్రణోజ్ఞ విద్యార్థులు వ్యవహరిస్తున్న తీరును ఉత్తేజపరిచారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ స్వపరిపాలన వల్ల విద్యార్థుల్లో ఆత్మవి శ్వాసం పెరుగుతుందని ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అవగాహన కలుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధాన ం చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యా ర్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాపక్షం/జనగామప్రతినిధి: జనగామ జిల్లాలో ఎండిన వరిపంటకు రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ ముందు సీపీఎం ఆధ్వర్యంలో ఎండిన వరిపంటలకు నష్టపరిహారం ఇవ్వాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోకపోవడం వల్లనే జిల్లాలో రైతుల పంటలు ఎండిపోయి ఈ దుస్థితి వచ్చిందన్నారు. జిల్లాకు ఈనెల 16న సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నారని కావున రైతుల ఎండిపోయిన పంటలను ఎన్యుమరేషన్ చేసి నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశిస్తూ సీఎం ప్రకటన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఉన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చండి

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : వా ల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని బిజెపి ఎంపీ డీకే అరుణ మాట్లాడిన మాటలను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ తీవ్రంగా ఖండించారు. పార్లమెంటు సమావేశంలో బిజెపి ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ వాల్మీకి బోయలు విద్య ఉద్యోగ పరంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వారిని షెడ్యూలు తెగల జాబితాలో చేర్చా లని మాట్లాడడం జరిగిందని అన్నారు. వారి మాట లను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన తరగతులను చేర్చాలని మాట్లాడే బిజెపి ఎంపీ డీకే అరుణ, ఫిబ్రవరి నెలలో పార్లమెంటులో ప్రవే శపెట్టిన బడ్జెట్లో గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్ కేటాయింపులు చేయనప్పుడు ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు మాట్లాడలేదని అన్నారు. బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా మోసం చేస్తావుంటే పెదవి ఎందుకు విప్పడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం ప్రైవేటుకరిస్తూ ఉంటే రిజర్వేషన్లు ఎలా అమలు జరుగుతాయి అని ప్రైవేటుక రణకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడటం లేదని, బిజె పికి వెనుకబడిన తరగతుల అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఇది బిజెపి ద్వంద వైఖరుకు నిదర్శన మని ప్రశ్నించారు. ఏ తరగతులలో ఉన్న అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే వారికి ప్రత్యే కంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయవచ్చని అంతేకానీ మరొక జాబితాలో కలపడం అంటే గొడవ లకు ఆద్యం పోయడమే అని అది బిజెపికి వెన్నతో పెట్టిన విద్య అని ఆయన మండిపడ్డారు. ఎస్టీ జాబి తాలో చేర్చుతే అభివృద్ధి చెందుతామనే పోబియాలో ఉండకూడదని వెనుకబడిన తరగతులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కేవలం ఓట్ల కోసం ఆడే రాజకీయ క్రీడలో ఎవరు పావులు కావద్దని అన్నారు, ఎస్టీ జాబితాలో చేర్చడం వలన అభివృద్ధి చెందుతారనే అనుకుంటే ఎస్టీ జాబితాలో ఇదివరకు ఉన్న ఎస్టీలు 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో దుర్భరమైన జీవితాలు ఎందుకు గడుపుతున్నారో విజ్ఞతతో ఆలోచించాలని అన్నారు. ఎస్టీ జాబితాలో ఇతర తెగలను ప్రభుత్వాలు పాలకులు కలపాలనే ఆలోచనను విరమించుకోవాలని లేకపోతే తీవ్రమైన ఆందోళన పోరాటాలు నిరసన సెగలు ముందు కస్తాయని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/మహాదేవపూర్:నిజామాబాద్ ఎమ్మెల్సీ భారత్ జాగృ తీ అధ్యక్షురాలు కవిత జన్మదిన వేడుకలను జాగృతి జిల్లా బాధ్యుడు జిల్లా గ్రందాలయ మాజీ డైరెక్టర్ వెన్నంపెల్లి మహేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో రాష్ట్రానికి కాబోయో తొలి మహిళా ముఖ్యమంత్రి కవిత అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్య,ఉద్యోగ రంగాల్లో బీసీలకు న్యాయమైన వాటా కల్పించాలని పోరాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సాజిద్ అలీ,రేవెల్లి రాజశేఖర్,ఢీకొండ మల్లేష్,తుంగల రమేష్, జుబేర్, ఖాన్, ముఘర్, ఆబిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు అరెస్టు... రిమాండ్‌కు తరలింపు...

ప్రజాపక్షం/ నర్సంపేట : భర్తను చంపేందుకు యత్నించిన కేసులో భార్యతోపాటు మరోనలుగు రిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నర్సం పేట ఎస్సై అరుణ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట మండలంలోని ఆకులతండాకు చెందిన దరావత్ సుమన్ హైదరాబాద్‌లో ఓ బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. అతని భార్య మంజుల ఉన్నారు. గత పదిరోజుల క్రితం నరేష్ అనే వ్యక్తి దరావత్ సుమ న్‌కు వాట్సప్ కాల్ చేసి నిన్ను చంపోతున్నారని, నాకు డబ్బులు ఇస్తే మీకు విషయం చెబుతానని ఫొన్ చేశారు. దీంతో సుమన్ ఈనెల 09న నర్సం పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీ సులు నరేష్ ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఈ విచారణలో దారవత్ సుమన్ ను చంపేందుకు భార్య మంజుల మరో నలుగురితో కలిసి పక్కా ప్రణాళికను సిద్ధం చేసినట్లు నరేష్ ఒప్పుకున్నాడు. దీంతో మంజులతోపాటు సహకరించిన మోతి లాల్, నరేష్, గోపి మల్లేష్‌లపై కేసు నమోదుచేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలి

ప్రజాపక్షం/గణపురం: మండలంలోని ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ, సాంప్ర దాయ అబద్ధమైన, సహజ సిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విషపూరిత కెమికల్స్ తో తయారైన రంగులను వాడి ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దని, రంగుల హోలీని ప్రమాదాల కేళి గా జరుపుకోకూడదని, హోలీ సంద ర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడ దని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని, హోలీ సందర్భంగా మద్యం సేవించి చెరువులు కుంటలు వాగుల వద్దకు స్నానాలకు వెళ్లకూడదని, చెరువులలో, కుంటలలో స్నానాలు చేసే టప్పుడు ప్రమాదాలుజరగవచ్చనిఈసందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు. ప్రజలందరూ హోలీ వేడుకలు ఆనం దంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. అప్ర మత్తంగా ఉండాలన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సైబర్ స్కాంపై అవగాహన




ప్రజాపక్షం/మహాదేవపూర్:మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ట్రైనీ ఎస్సై టి శశాంక్ సైబర్ స్కాంలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ స్కాంలపై అవగాహన కలిగి ఉంటే ఆర్థిక నష్టాల నుండి బయట పడవచ్చని అన్నారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాల వాడకం తగ్గించుకుని చదు వుపై దృష్టి సారించి ఉన్నతంగా ఎదగి సమాజానికి మంచిపేరు తేవాలని అన్నారు.సమాజంలో ఎక్కడైనా తప్పుడు పోకడలు,సైబర్ నేరాలు జరిగాయని తెలిస్తే వెంటనే 100,1930కి కాల్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, రమేష్, అనీల్, లచ్చయ్య, సమ్మయ్య, కవిత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామిపై పడిన సూర్యకిరణాలు



ప్రజాపక్షం/ఖిలావరంగల్: గ్రేటర్ వరంగల్ 42వ డివి జన్ రంగశాయిపేటలోని సీతారామచంద్రస్వామి దేవ స్థానంలో ఆలయ ప్రధాన అర్చకుడు తిరుమల శ్రీధరా చార్యులు ఉదయం స్వామివారికి పూజ చేస్తున్న సమ యంలో స్వామివారి పాదాలపై నుంచి మూల విరాట్ మొహం మీద వరకు సూర్య కిరణాలు పడుతూ స్వామి వారు దర్శన మిచ్చారు. ఈ దర్శన భాగ్యాన్ని చూడటానికి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారని తెలి పారు.

# విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేందుకు అధికారులు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించారు. అందులో భాగంగా గురువారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో గల 33కేవీ సబ్‌స్టేషన్‌కు డైరక్టర్ ప్రాజెక్ట్ ఇంచార్జి సదర్‌లాల్, చీఫ్ ఇంజనీర్ 2 రాజు చౌహాన్, జనగామ డివిజనల్ ఇంజనీర్ లక్ష్మి నారాయణరెడ్డి, ఏడీఈ అనిల్‌లు కలిసి ఆల్టర్నేట్ లైన్ పనులను, అదనపు బ్రేకర్ పనులను పరిశీలించి ప్రారంభించారు. ఈ పరిశీలనలో ఏఈ రాహుల్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు




**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలో టీబీఎన్ ఆర్‌కేఎస్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సబాధ్యక్షులుగా కొమ్మగళ్ల కృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా టీబీఎన్ఆర్‌కేఎస్ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య పాల్గొని మండల అధ్యక్షునిగా జేరిపోతుల రాజును ఎన్నుకున్నారు. అనంతరం నూతన మండల అద్యక్షులు రాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి కార్మికునికి కృతజ్ఞతలు తెఇపారు. ఈ పదవికి న్యాయం చేస్తానని, భవన నిర్మాణ రంగంలోని అందరికి అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అల్వాల ఎల్లయ్య, బాలనర్సయ్య, వెంకటచారి, వెంకటేష్, రాజ్‌కుమార్, కరుణాకర్, అచ్చయ్య, బాబు, కరుణాకర్‌రెడ్డి, అంజయ్య, కరుణాకర్, పుల్లయ్య, రాములు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల శ్రీరాములుకు పరామర్శ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములును కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాకోబ్ రెడ్డి, రాజిరెడ్డి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులకు అధికశాతం ఇందిరమ్మ ఇళ్లు



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** ఇందిరమ్మ ఇళ్లు అధిక శాతం ఆదివాసులకే కేటాయించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండలాధ్యక్షుడు తాటి రాంబాబు అన్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం అలుబాక గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. వెంకటాపురం మండలాధ్యక్షుడు తాటి రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదవ షెడూయల్ భూభాగంలో 1970 సంవత్సరం తర్వాత వలస వచ్చిన గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల పేరుతో ఇందిరమ్మ ఇళ్లు విషయంలో ప్రభుత్వ అధికారులు రాజకీయ ఒత్తిళ్లతో ఆదివాసులకు అన్యాయం చేయాలని చూస్తే ప్రభుత్వంపై యుద్దమే అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు అధిక శాతం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. లేనియెడల ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సోడి గోపి, మీడియం వెంకటేశ్వర్లు, బొగ్గుల గోపి, బొగ్గుల రాంబాబు, తాటి సుమన్ పాల్గొన్నారు.

# విద్యుత్ టవర్లకు అడ్డుగా ఉన్న నిర్మాణాలు తొలగించాలి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండ్ వద్ద మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గురువారం తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, విద్యుత్ శాఖ డిఇ మనోహార్ రోడ్డుకు ఇరువైపుల ఏర్పాటు చేస్తున్న విద్యుత్ టవర్ల పనులు పరిశీలించారు. విద్యుత్ టవర్ల ఏర్పాటుకు అక్కడక్కడ పక్కనే ఉన్న భవన నిర్మాణాలు అడ్డుగా ఉన్నాయని విద్యుత్ అధికారులు పంచాయితీ, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉండే నిర్మాణాలు త్వరగా తొలగించాలని ఎఇ లక్ష్మ ణ్ నాయక్ అన్నారు. టవర్లకు, నిర్మాణాలకు మధ్య గ్యాప్ ఉండాలన్నారు. డ్రైనేజీ నిర్మాణ, రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు అధికారులు సూచించారు. అమరవీరుల స్తూపం, అంబేడ్కర్ విగ్రహం సెట్ బ్యాక్ చేస్తామన్నారు. సిఐ పులి రమేష్, ఎస్ఐ సాయిబాబు, పంచాయితీ కార్యదర్శి పూర్ణచందర్, సర్వేయర్ విజయ భాస్కర్, విద్యుత్ సిబ్బంది లక్ష్మ న్, విజయ్ ఉన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు మే నెలలో సెలవులు ఇవ్వాలి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** అంగన్వాడి కేంద్రాలకు ఒక పూట సెలవుతోపాటు మే నెలలో సెలువులు ఇచ్చి టీహెచ్ఆర్‌కు అనుమతి ఇవ్వాలని, తదితర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి నేతృత్వంలో ప్రతినిధి బృందం మహిళాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్, కమిషనర్ కాంతి వెస్లీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, ప్రధాన కార్యదర్శి వి రమాతార, కోశాధికారి వేదవతి, రాష్ట్ర నాయకులు ఎల్లమ్మ, రేణుక, రజిత, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని నిడిగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నిడిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ మాజీ డైరక్టర్ లింగాల జోగారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. ఆయన మరణవార్త తెలుసుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర కుమారుడు ఇమ్మానుయేల్ గురువారం నిడిగొండలోని ఆయన స్వగృహానికి వచ్చి మృతదేహానికి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మాసంపల్లి లింగాజీ, గాదె మహేందర్‌రెడ్డి, మేకల నరేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో తాగునీటి సమస్య పట్టదా?

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని వెల్ది గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో గత కొంతకాలంగా వాటర్ ప్యూరిఫై పనిచేయక విద్యార్థులకు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవకుమార్ కోరుతూ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్‌కు గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లవకుమార్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న వాటర్ ప్యూరిఫైయర్ గత కొంతకాలంగా పనిచేయకపోవడంతో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున వెంటనే వాటర్ ప్యూరిఫైయర్‌ను బాగుచేయించాలని కోరారు. లేదంటే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాసకర్ల మనీత్‌రాజ్, రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# 17 నుండి సెమినార్

**ప్రజాపక్షం/గూడూరు:** ఈ నెల 17,18,19,తేదీలలో రంగారెడ్డి జిల్లాలో జరిగే కులగణన ఆవశ్యకత ఆదివాసుల బాధ్యత వివిద రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలు అనే అంశంపై ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న సెమినార్లో ఏఐసిసి తెలంగాణ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ పాల్గొంటుండగా రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు ఎంపిలు ముఖ్యంగా ఎస్టి సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు అధికారులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్మయాన్ని విజయవంతం చేయాలని ఆదివాసి కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ కోరారు.ఈసందర్భంగా అమె మాట్లాడుతూ దేశంలోనే తోలిసారి సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో శాస్త్రియంగా కుల గనన జరిగిందని దేశవ్యాప్తంగా కుల గనున చేయాల్సిన డిమాండ్ పెరిగినందున తెలంగాణ ప్రభుత్వం ఘనతను బలహీనపరచడం కోసం బిజెపి వంటి పార్టీలు కుట్ర చేస్తున్నాయని బిసీ సంఘాలు కూడా వాటి ట్రాప్‌లో పడిపోతున్నాయని అందువలన కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలని ఈ నెల 17,18,19, తేదీల్లో వికారాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ట్రైబల్ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# అద్దంకి దయాకర్‌ని కలిసిన టిజిఓ నేత హరికోట్ల రవి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ఎమ్మెల్సీ అభ్యర్ధి డాక్టర్ అద్దంకి దయాకర్‌ను హైద్రాబాద్‌లోని తన నివాసంలో టిజిఓ నేత హరికోట్ల రవి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి మొక్కను బహూకరించారు. పార్టీ గుర్తించి ఎమ్మెల్సీ అభ్యర్ధిగా అద్దంకి దయాకర్‌ను కి సీటు ఇవ్వడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీకి తాను చేసిన కృషికి తగిన ఫలితం దక్కిందని ఆయన అన్నారు. అద్దంకి దయాకర్‌తో తమ అనుబంధాన్ని, పడిన కష్టాలను నెమరువేసుకుని ఉద్యమ సమయంలోని సంఘటనలను చర్చించుకుని బాబాసాహెబ్ అంబేద్కర్ బాటలో నిమ్నవర్గాలను అభివృద్ధి చేసే ఆలోచనలపై కాసేపు చర్చించారు. ఆయనతోపాటు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఉన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

**ప్రజాపక్షం/ఖానాపూర్:**నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లగౌడ్ అన్నారు. ఏఐసిసి సభ్యులు నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి తనయుడు యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి ఆదేశాల సూచనల మేరకు గురువారం ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామంలో జడ్పిహెచ్ఎస్, మోడల్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్, పెన్నులను యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లగౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్, జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందాలు, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, ఖానాపూర్ మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లం హరీష్, ఎన్ఎస్‌యూఐ బుధరావుపేట గ్రామ ఉపాధ్యక్షుడు కట్లోజు శివాచారి, యూత్ నాయకులు, అక్రమ్ చాట్ల నాగరాజు, పాషా, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపంపిణీ బియ్యం పట్టివేత



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామం గంగిరెద్దుల కాలనీలో అక్రమంగా నిల్వ చేసిన ప్రజాపంపిణీ బియ్యాన్ని ములుకనూర్ పోలీసులు పట్టుకున్నారు. గురువారం బత్తుల రాజయ్య అనే వ్యక్తి వద్ద నుండి సుమారు 15క్వింటాల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ సాయిబాబు చెప్పారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ప్రజాపంపిణీ బియ్యం అక్రమంగా నిల్వ చేసిన, రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐ వెంట పోలీసు సిబ్బంది నాగేశ్వర్ రావు, వెంకన్న ఉన్నారు.

## ఇతరులకు ఇబ్బంది కలిగించొద్దు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇతరులకు ఇబ్బంది తలెత్తకుండా హోలి వేడుకలను జరుపుకోవాలని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ హోలీ వేడుకలలో సంప్రదాయ రంగులు వాడాలన్నారు. యువకులు మద్యం మత్తులో వాహనాలు నడుపవద్దని, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించవద్దని ఆయన అన్నారు. చెరువలలో కుంటలలో ఈత కొట్టడానికి ఎవరు కూడా వెళ్లవద్దని ఆయన సూచించారు. ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బోయలపై ఎంపి డికె అరుణ వైఖరి తగదు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఉభయ రాష్ట్రాలలో వాల్మీకి బోయలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున వీరిని ఎస్టీ జాబితాలో కలపాలని బీజేపి పార్టి ఎంపీ డీకే అరుణ పార్లమెంటులో మాట్లాడడాన్ని ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు ఎరుకల, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒలుగుమాను బలరాం ఎరుకలు తీవ్రంగా ఖండించారు. గురువారం వారు మాట్లాడుతూ బీజేపి గిరిజన తెగలకు బీసీ కులాల్లోని వాల్మీకి బోయల మధ్య చిచ్చుపెట్టి రాజకీయంగా లబ్దిపొందాలనే దురుద్దేశంతోనే వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలని బీజేపి డిమాండ్ చేస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి తన రాజకీయ అవసరాల కోసం ఇలాంటి కుట్రలు చేస్తుందని దీన్ని తెలుగు రాష్ట్రాలలోని గిరిజన ప్రజలు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకించాలని, ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు.

## రైతు సమస్యలు పట్టవా?

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్టేషన్‌ఘనపూర్‌లో 7 రిజర్వాయర్లు న్నా పంటలు ఎండిపోవడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతగాకపోవడమేనని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని రఘునాథపల్లి గ్రామంలో ఎండిపోయిన పొలాలను ఆయన సందర్శించి రైతులతో మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో ఒక్క ఎకరం భూమి కూడా ఎండలేదని, రైతులకు ఉచిత విద్యుత్, పెట్టుబడి సహాయంతో సాగు సాఫిగా సాగిందన్నారు. ఇపుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు అవసరమైన మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో స్టేషన్‌ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి అభిమాని శివరాత్రి ఆంజనేయులు మృతిచెందగా బ్రహ్మారెడ్డి వారి కుటుంబానికి అండగా నిలిచి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ పెద్దలు శివరాత్రి కిష్టయ్య, ఓర్సు సోమయ్య, సాంబరాజు, కుమార్, వెంకటయ్య, మల్లయ్య, వెంకన్న, రాజు, నాగరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మాచెర్ల మహేందర్, మాజీ వార్డు సభ్యులు గుండెబోయిన సతీష్, నక్క అజయ్, గాదె సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ఆదుకోండి



**ప్రజాపక్షం/చిట్యాల:** భవన నిర్మాణ కార్మికులను అన్ని విదాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకటేష్‌అన్నారు. చిట్యాల మండలం జూకల్, చిట్యాల గ్రామాలలో గురువారం భవన కార్మికులతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకొని ఈనెల 17వ తేదీన జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులను కలుస్తూ మహాసభలకు సంబంధించిన కరపత్రాలనుప్రతి కార్మికుడికి అందాలనే లక్ష్యంతో బిల్డింగ్ కన్స్ క్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదల వెంకటేష్ కలిసి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల బట్టి కార్మికులు భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారి సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉందన్నారు.పంజాబ్, హర్యానా, తమిళనాడు తదితర రాష్ట్రాలలో ఇచ్చిన విదంగా, నిర్మాణరంగంలో ఇక్కడ పనిచేస్తున్న 50 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ రూ.6000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదంలో యాక్సిడెంట్లుగా చనిపోయిన కార్మికుని కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలని కోరారు. మహిళా నాయకురాలు వి లావణ్య, చిదిరాల కోటి, మేకల నారాయణ, ఖండే మల్లేష్, ఎలమంద వీరాంజనేయులు, చిదిరాల రమేష్, దేవునూరు సతీష్ ఉన్నారు.

## అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దు



**ప్రజాపక్షం/వాజేడు :** అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వద్దని ఏటూరునాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ గురువారం అన్నారు. వాజేడు మండలంలోని మొరుమూరు గ్రామస్థులతో ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ గ్రామస్థులతో మాట్లాడుతూ గ్రామస్తులు ఎవరుకూడా మావోయిస్టులకు సహకరించవద్దని, వారి గురించి సమాచారం తెలిస్తే పోలీసులకి సమాచారం ఇవ్వాలని, యువత చెడు వ్యసనాలకి అలవాటు పడవద్దని, గంజాయి, గుట్కా, గుడుంబా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల గురించి మాట్లాడుతూ యువత అతి వేగంగా కాని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, ఆడ పిల్లలకి బాల్య వివాహాలు చేయొద్దని, చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, స్కూల్ డ్రాప్ అవుట్‌లు ఉండొద్దని సూచించారు. 1930 కి కాల్ చేస్తే మీరు కోల్పోయిన డబ్బులు తిరిగి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్ఐ రాజ్ కుమార్, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాదిగలకు ఇచ్చినమాట నిలబెట్టుకోవాలి




**ప్రజాపక్షం/టేకుమట్ల:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాదిగలకు ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలి అని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు రామ్ చందర్ మాదిగ అన్నారు. గురువారం మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ, ఆధ్వర్యంలో నాలుగో రోజుకు నిరాహార దీక్ష కొనసాగుతుంది. నిరాహార దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు రామ్ చందర్ మాదిగ హాజరై వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఈ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా వర్గీకరణ అమలు చేస్తానని నిండు అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చి మాట తప్పిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ఉపకులాల ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేకుంటే భవిష్యత్తులో తెలంగాణ గడ్డమీద మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫడరేషన్ భూపాలపల్లి జిల్లా నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ, మచ్చ సర్వోత్తమ్, అంబాల అశ్వద్ధామ, మచ్చ పైడి, గంధం రాజశేఖర్, బోయిని బన్నీ, మాట్ల కనకయ్య,మూగయ్య,కొమురయ్య పాల్గొన్నారు.

## నేషనల్ గేమ్స్‌కు ఎంపికైన మోహన్ యాదవ్



**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల మండలంలోని నైన్పాక గ్రామానికి చెందిన ఉడుత చిత్ర కొమురయ్య దంపతుల కుమారుడైన మోహన్ యాదవ్ చిన్ననాటి నుండే ఆటలపై మక్కువతో నైన్పాక హైస్కూల్లో పదవ తరగతి పూర్తి చేసి హనుమకొండలోని శ్రీ అరుణోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో పీజీ సెకండియర్ ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదువుతు కాకతీయ యూనివర్సిటీలో గేమ్స్ బృందం సెలక్షన్ కమిటీ ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ నేషనల్ గేమ్స్ కు ఎంపిక చేయగా,ఈనెల 14నుండు17వ తేదీ వరకు కర్ణాటక లోని బెంగుళూరు నార్త్ యూనివర్సిటీలో బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. నైన్పాక గ్రామస్తులు మండల ప్రజలు మోహన్ యాదవ్ కు అభినందనలు తెలిపారు. మోహన్ మాట్లాడుతూ, నాకు కోచ్ అయినటువంటి గూట్ల తిరుపతి, నక్క రవి,మా గ్రామస్తులకు,మండల ప్రజలకు కృతజ్ఞత అభివందనాలు తెలిపారు.



## కొమ్మూరి ప్రతాపరెడ్డికి మాతృవియోగం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డికి మాతృవియోగం జరిగింది. ఆయన తల్లి సత్తమ్మ బుధవారం రాత్రి హైధరాబాద్‌లో మృతిచెందింది. గురువారం వారి సొంతగ్రామమైన మద్దూరు మండలం నర్సాయపల్లిలో అంత్యక్రియలు జరిగాయి. ఈ అంత్యక్రియలలో బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి , ఆయిల్‌ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డి, జనగామ మార్కెట్ కమిటి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, తదితరులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సత్తమ్మ భౌతికదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సత్తమ్మకు కడసారి వీడ్కోలు పలికారు. ఆమెకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కాగా మొదటివాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి. ఆయన సారథ్యంలోనే ఈ అంత్యక్రియలు జరిగాయి. సత్తమ్మ మొదటి నుండి ఇతరు పట్ల ప్రేమాభిమానాలు చూపడంతో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కనీటి పర్యంతమయ్యారు. సత్తమ్మకు కడసారి వీడ్కోలు పలికారు.

## వైభవంగా గోదావరి హారతి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం వద్ద ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమంలో భాగంగా గురువారం దేవస్థానం ఆధ్వర్యంలో గోదావరి హారతి ఘనంగా నిర్వహించారు. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం నుం డి సాయంకాల సమయంలో మంగళ వాయిద్యాల నడుమ త్రివేణీ తీరానికి చేరుకున్న ఆలయ అర్చక బృందం వేద మంత్రోచ్ఛారణాల మధ్య గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి వైభవంగా గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించారు. స్థానికులు,మహిళలు,భక్తులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంప్రదాయ పద్ధతిలో హోలీ జరుపుకోవాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల:** సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకోవాలని ఎస్ఐ సుధాకర్ మండల ప్రజలకు తెలిపారు. హోలీ పండుగ సందర్భంగా మండల ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హోలీ అనంతరం యువత స్నానాల కోసం చెరువులు , బావుల వద్దకు వెళ్ళవద్దని సూచించారు. అనుమతి లేకుండా వ్యక్తులపై వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లలో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే వారిపై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. హోలీ పండుగను సజావుగా జరుపుకోవాలని కోరారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో హోలీ



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** మండలంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో గురువారం హోలీ పండుగ ముందస్తు సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ గట్టికొప్పుల విజేందర్ అనిత తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. హోలీ పండుగ వసంత రుతువును స్వాగతించే పండుగగా ప్రాచీన కాలం నుంచి జరుపుకుంటారు. ఉపాధ్యాయులు రాధిక, మానస, శ్రావణి, కొమురయ్య, జీవన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ అప్పగింత

**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని రాంనగర్ కాలనీకి చెందిన గుర్రం శుశృత్ సంక్రాంతి సెలవులకు గ్రామానికి బస్సు లో ప్రయాణిస్తూ వస్తున్న క్రమములోతన వివో ఎస్ వన్ సెల్‌ఫోన్ పడిపోయిందని చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీస్ లు సిఈఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ గుర్తించి గురువారం సుశృత్ కు ఏఎస్ఐ సమ్మిరెడ్డి, కానిస్టేబుల్ లాల్‌సింగ్ అప్పగించారు.

# కెసిఆర్ పై మూర్ఖపు వ్యాఖ్యలు సిగ్గుచేటు

## విజ్ఞతతో... తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన శాస్తి చేస్తారు

### ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ ప్రజా సమస్యలపై నియదీస్తుంటే కాంగ్రెస్ నేతలు మాజీ సీఎం కేసీఆర్ పై మూర్ఖపు వ్యాఖ్యలు చేస్తున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గజ్వేల్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో సకల జనులు సంతోషంగా ఉండగా, పాడిపంటలు సంవృద్ధిగా పండినట్లు స్పష్టం చేశారు. ఆయితే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయకుండానే గత 15 నెలల వ్యవధిలో రూ లక్షా 50 వేల కోట్లు అప్పు చేయగా, ఆ లెక్కలు ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేకతపై విజ్ఞులైన ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి పనితీరును గమనిస్తున్నట్లు చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక పరిస్థితులు మెరుగు పర్చుకుంటూ 11 ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టగా, వాటి అభివృద్ధి ఫలాలను రైతులు, ప్రజలు పొందుతున్నట్లు స్పష్టం చేశారు. కాగా ఎన్నికల సందర్భంగా అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్ ను ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలు నిలదీస్తుండగా, ఆ పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నట్లు విమర్శించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి తన పనితీరు, పద్ధతి, పాలన విధానం మార్చుకొని ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జకియొద్దిన్, మాజీ జెడ్పిటిసి రామచంద్రం, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వూడేం కృష్ణారెడ్డి, నాయకులు, మాజీ కౌన్సిలర్లు వంటేరు గోపాల్ రెడ్డి, మంర్కటి కనకయ్య, శివకుమార్, గంగిశెట్టి రవి, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల దేవేందర్, భూపాల్ రెడ్డి, రఘుపతి రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిదీ

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ విద్యా రంగాలను పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని దేవులపల్లి గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో ఇనుప గేట్లను ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ భద్ర ప్రధాన కార్యదర్శి నిఖిల్, సాయి, కోనేటి ఉపాధ్యక్షులు కార్యక్రమ నిర్వాహకులు మిట్టపల్లి రామకృష్ణ, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు మాచినూరి రామకృష్ణ మండల విద్యాధికారి బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరై హెచ్ ఎం ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సిఎస్ ఆర్ నిధులతో పాఠశాలలోని రూములలో ఇనుప గేట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్ భద్ర మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ప్రస్తుత తరుణంలో స్థాయిని పెంచుకునేందుకు లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ కాలేజీలో తమ పిల్లలను వేస్తే అది విద్యార్థుల ప్రాణానికి పెనుముప్పుగా మారిందన్నారు అందుకు ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హెచ్ఎండర్ బ్లాక్ ఇండియా



ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సమస్త ప్రతినిధులు హరీష్ మాట్లాడుతూ, తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ పాఠశాలల్లో వివిధ కళాశాలలో గ్రామాలలో సిఎస్ ఆర్ నిధులతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దేవులపల్లి గ్రామానికి నిర్మించడం జరిగిందన్నారు. ప్రతిరోజు ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన కల్పించడమే మా సంస్థ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రజల్లో సరైన అవగాహన కలిగి ఉంటేనే ఏదైనా సాధ్యపడుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పర్యావరణం పట్ల ప్రేమను పెంచుకొని వాటిపై అవగాహన కల్పించే విధంగా పాత పాడాలని పిలుపునిచ్చారు. కాలుష్య నివారణకు మొక్కలు నాటి సంరక్షించడమే ప్రస్తుత కర్తవ్యం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు నరేందర్ సందీప్, వీణ, చైతన్య, గ్రామస్తులు మహబూబ్ యాదు ల్, శివరాజ్ సత్య గౌడ్ విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు అడుగంటి ఎండిన వరి పంటను పరిశీలన

### మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** ప్రస్తుత ఎండ తీవ్రత వల్ల భూగర్భ జల మట్టం పడిపోవడం వల్ల నీటి ఎద్దడిని తట్టుకోలేక వరి పంటలు ఎండిపోతున్న పరిస్థితి ఏర్పడిందని మండల వ్యవసాయ అధికారి సోమలింగ రెడ్డి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రం లోని రైతు బండారి నాగమణి పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి పొలాలకు నీటి యాజమాన్య పద్ధతులను పాటిస్తే వరి పంటను రక్షించుకోవచ్చు అన్నారు. సరి పడా మోతాదు నీటిని వరికి ఉంచాలి, సాధ్యమైతే కాలువల ద్వారా కాకుండా పైపుల ద్వారా నీటని అందించడంతో భూమి పగుళ్ల (నెర్రెలు) రాకుండా చూసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు పోలీసుల బాధ్యతను పెంచుతాయి

### ✻ సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** పోలీసు శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ అన్నారు. సిద్దిపేట జిల్లా బేగంపేటలో లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బాలగంగాధర్ హెడ్‌కానిస్టేబుల్ నుండి ఎఎస్ఐగా పదోన్నతి పొందారు. సిపి అనురాధను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందచేయగా సిపి అభినందించారు. ఈసందర్భంగా సిపి అనురాధ మాట్లాడుతూ పదోన్నతి పొందిన పోలీసులు, సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలన్నారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతతో విధుల పట్ల నిబద్ధత వ్యవహరించి ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయన్నారు. ఎఎస్ఐగా పదోన్నతి పొందిన బాలగంగాధర్ తనకు పదోన్నతి లబించటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్బి ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.



## రేగోడులో హోలీ సంబరాలు

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రం అయా గ్రామాల్లో గురువారం హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి చిన్న పెద్దలు రంగులు చల్లుకుంటూ హోలీ శుభకాంక్షలు తెలుపుకున్నారు బుధవారం రాత్రి రేగోడులో చతుర్దశి దహనం నిర్వహించారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలంలోని రాంపూర్ ప్రాథమిక పాఠశాల లో 12 సంవత్సరాల పాటు పని చేసిన శ్రీమతి కవిత సేవలు మరువలేనివి అని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడానికి ఎంతో కృషి చేశారని మండల విద్యాధికారి యాదగిరి తెలిపారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మారెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల రాంపూర్ కు జిల్లా స్థాయిలో గుర్తింపు రావడానికి కవిత యొక్క సేవలు కూడా కారణమని కొనియాడారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పరశురాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్నవారు. ఏఏపీసీ చైర్మన్ ఇందిర ఉపాధ్యాయులు గీత, సృజన, అర్జున్, ప్రభాకర్, రేఖ, సవిత, సంజన విద్యార్థుల తల్లిదండ్రులు కలమ్మ, వజ్రమ్మ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వేల్పు గొండలో స్వయం పరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/టేక్మాల్:** మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులు గా విధులు నిర్వర్తించారు. ఎంఈఓగా వర్ష ప్రధానోపాధ్యాయులుగా విశాల్ ఉపాధ్యాయులుగా మహేశ్వరి, శ్రీనిధి, శ్వేత పవిత్ర, నియమించబడ్డారు. స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాలు విశాల్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన ఉపాధ్యాయుల బృందానికి నాతోటి ఉపాధ్యాయులుగా అయిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు సంతోష్, ఉపాధ్యాయులు సంతోష్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ విద్యార్థులు బోధన తరగతులను పర్యవేక్షించి ఉత్తమ బోధన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మెమోంటోలు అందచేశారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలుగా పిట్ల మానస్విని, ఊడెపు రితన్య, ఉపాధ్యాయులుగా యశస్విని, అక్షిత, తేజ శ్రీ, అలేఖ్య, అను శ్రీ ,లాస్య ,భవ్య శ్రీ ,నవదీక్షిత్ నిశాంతు,లు బాధ్యతలు నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అనంతపద్మనాభ స్వామి జాతర



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని కొత్తపల్లి, యూసుఫ్‌పేటలో గురువారం హోలీ పండుగ పురస్కరించుకొని అనంతపద్మనాభ స్వామి ఆలయం చుట్టూ జాతర బండ్లు ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. యూసుపేటలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి ఇంటి సమీపంలో ఉన్న ఆలయం చుట్టూ జాతర బండ్లు ఊరేగింపు జరగగా మొదటి బండి పట్లోళ్ల వంశస్తుల బండి తిరుగగా, ఆరేపల్లి గ్రామస్తుల బండి డప్పు చప్పులతో, యువకుల నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. రాజశేఖర్, శంకర్ రావు , ఎకోబా శ్రీనాథ్ రావు, శివాజీ, రాజు, తో పాటు గ్రామస్తుల సమక్షంలో జాతర బండి యూసుపేట చేరుకుంది. కొత్తపల్లిలో గుట్టపై వెలసిన అనంతపద్మనాభ స్వామి ఆలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. గురువారం బండ్ల ఊరేగింపు జరగగా శుక్రవారం శ్రీ భూదేవి,శ్రీదేవి, సహిత అనంతపద్మనాభ కళ్యాణం, శనివారం వెకువ జామునే రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మాజీ జెడ్పిటిసి మల్లప్ప, సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, కరణం గోపాల్ కిషన్ రావు, సోమశేఖర రావు, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, నత్తిడి సందీప్ కుమార్ లు తెలిపారు.

# గో వధ నిషేధ చట్టంను అమలు చేయాలని ధర్నా



**ప్రజాపక్షం / హుస్నాబాద్,:** హుస్నాబాద్ వారసంతలో సంపూర్ణ అరోగ్యంతో ఉన్న పాడి గేదలను,వ్యవసాయం పనికికి వచ్చె పశువులను ముస్లీంలు కొనుగోలు చేసి వాటిన గొవధశాలలకు అమ్ముతున్నారని వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని గోవధ నిషేధ చట్టంను అమలు చేయాలని డిమాండ్ చేస్తు గురువారం మున్సిపల్ కార్యలయం ముందు గో సంరక్షన సమితిమరియు బిఎస్ పి పార్టీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించి కమీషనర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత వాసులైన మంత్రులైన బండి సంజయ్, పొన్నం ప్రభకర్‌గౌడు తోమపాటు హింద వులైన ప్రతి ఒక్కరు ఎంతో గొప్పగా పూజించే గోవులను వధశాలలకు తరలించి వాటిని చంపుతుంటే వారిని ఎందుకు అడ్డుకొవటం లేదని వారిపై చట్టపరమైన తీసుకునేందుకు తగు అదేశాలు జారీచేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మంచిగా అరోగ్యంతో ఉన్న పశువులను డాక్టర్ పరీక్షలు చేయకుండ కమీషన్ల కొరకు కక్కుర్తిపడి వారిని వదిలి వేస్తున్నారని అరోపించారు. హుస్నాబాద్ అంగడిలోకి ఇతర ప్రాంతాలనుండి వచ్చి వ్యవసాయదారుడు కొనుగోలు చేద్దామంటే రైతు కొనలేని పరిస్థితి ఉందని అన్నారు. వ్యవసాయదారునికంటే పశువులను కొనుగోలు చేసే వారే ఎక్కువ ధరకు కొంటున్నారని అన్నారు. హుస్నాబాద్ అంగడి నుండి ఇతర రాష్ట్రలకు తరలిస్తున్నారని వాటిని తరిలంచే సమయంలో ఒకదానిపై ఒకటివేసి అతి పైచాచికంగా తరలిస్తున్నారని ఇంత జరిగిన అధికారులు మాత్రం పట్టంచుకోవడం లేదని అరోపించారు. వారటిపై చట్టపరమైన చర్యలు తీసుకుని గోవుల కొనుగోలను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ పి పార్టీ నాయకుడు రవిందర్‌గౌడు, గో సంరక్షణ పమితి నాయకురాలు శ్రీదేవి, శంకర్, వులిచాల రవిందర్, శ్రీనివాస విక్రం తో పాటు గో సంరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## విషాదం నింపిన విద్యార్థి ఆత్మహత్య



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ఉరి వేసుకోని ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటనకు సంబంధించి బాధితులు, పోలీసులు అంధించిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలంలోని మునిగడప గ్రామానికి చెందిన నర్ర నాగలక్ష్మి బాలేశంల ఏకైక కుమార్తే నర్ర ప్రవళిక (14) స్థానిక ఉన్నత పాఠశాలలో 8వ, తరగతి చదువుతుంది. చదువులో చురుకుగా ఉండే ప్రవళిక తోటి విద్యార్థులతో కలుపుగోలుగా ఉండేది. ఆయితే బుధవారం తన తల్లిదండ్రులతో తమ సమీప బంధువుల వివాహా శుభ కార్యక్రమానికి హాజరై గురువారం ఉధయం తమ స్వాగ్రామమైన మునిగడపకు చేరుకుంది. ఇంటికి చేరుకున్న ఆమే తల్లిదండ్రులతో తమకు కడుపులో నొప్పిగా ఉందని తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు ఇంటి పనుల్లో నిమగ్నమైన క్రమంలో ఇంట్లోకి వెల్లిన ప్రవళిక ఫ్యాన్‌కు చున్నితో ఉరి వేసుకోని ఆత్మహత్యకు పాల్పడింది. ఇది గమనించిన ఆమే కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెల్లి ఉరి తాడు నుంచి కిందకు దించి 108 ద్వారా గజ్వేల్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమే మృతి చెందినట్లుగా అక్కడి వైద్యులు ధృవీకరించడంతో పోలీసుల సూచన మేరకు పోస్టు మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కడుపు నొప్పిని భరించ లేక ఆత్మహత్య చేసుకున్నట్లుగా తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోని విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## గ్రామాలో మౌళిక సదుపాయాల కల్పనే కాంగ్రెస్ లక్ష్యం


సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతాయని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో గ్రామల్లో పాలన కుంటుపడిందని, గత పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. గత పాలకులు చేసిన అప్పులు, వడ్డీలు చెల్లిస్తూ సిఎం రేవంత్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం ఏ ఒక్క వర్గానికి పూర్తి స్థాయిలో న్యాయం చేయలేదన్నారు. లక్షల కోట్ల అప్పులు తెచ్చి ప్రతి ఒక్క వ్యక్తిపై రెండు లక్షల అప్పు భారాన్నిమోపారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాల మేరకు ఆరుగ్యారంటీలను అమలు చేశారని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతుబరోసా అమలు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని గ్రామాలో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో మేజార్టీ గ్రామాలకు రోడ్ల అభివృద్ధికి 45 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించిన ఉమ్మడి జిల్లా మంత్రి కొండ సురేఖ,నియోజక వర్గం ఇంచార్జి పూజల హరికృష్ణకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్యాదరి మధు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గయాస్, అనిల్,సజ్జు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల ప్రగతే రేవంత్‌రెడ్డి లక్ష్యం....

* పల్లెలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం,దేశం అభివృద్ధి చెందుతుంది..
* సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్‌:** తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. గురువారం సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలంలోని నర్మెటకు 25లక్షలు,ముగ్దంపూర్‌కు 30 లక్షలు,సిద్దన్నపేటకు 20లక్షలు,పాలమాకులకు10లక్షల ఎన్ఆర్‌జిఎస్ నిధులు మంజూరు చేసిన సిసి రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పల్లెలను అభివృద్ధి పథంలో నడిపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రతి పల్లెను ప్రగతి పథం వైపు తీసుకెళ్లడమే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ కృషితో సిద్దిపేట నియోజకవర్గంను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం,దేశం అభివృద్ధి చెందుతుందని,అందుకే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికే పెద్దపీట వేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని,తమ ప్రభుత్వం గ్రామాలకే అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పేట శంకర్,పిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి,జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి,ఎల్లం యాదవ్,పూజల గోపికృష్ణ,సత్తయ్య, మహేందర్,బస్వరాజు రాములు,అశోక్‌గౌడ్,భూపాల్ ,జనార్ధన్‌రెడ్డి,రాకేశ్ తదితరులు పాల్గోన్నారు.

## జగదేవ్‌పూర్ ఎంపిడిఒ గా రాంరెడ్డి


**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ నూతన ఎంపిడిఒ రాములు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన యాదగిరి తమ స్వంత జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో గతంలో ఇక్కడ ఎంపిఒగా విధులు నిర్వహించిన రాంరెడ్డి మళ్లి జగదేవ్‌పూర్ ఎంపిడిఒగా రావడంతో కార్యాలయ సిబ్బంది శాలువాను కప్పి స్వాగతం పలికారు.

## హోలీ పండుగను సంప్రదాయపద్ధతిలో జరుపుకోవాలి

- సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** హోలీ పండుగను సంప్రదాయ పద్ధతిలో సహాజసిద్ధమైన రంగులతో జరుపుకోవాలని జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ సూచించారు. హోలీని ప్రశాంతవాతావరణంలో సంప్రదాయాల మధ్య ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ నిర్వహించుకోవాలన్నారు. జిల్లా ప్రజలకు సిపి అనురాధ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి అనురాధ మాట్లాడుతూ యువత మద్యం సేవించి వాహనాలు నడుపటం చట్టరిత్యా నేరమన్నారు. జిల్లా ప్రజలు సహజసిద్ధమైన రంగులు వాడి పండుగను నిర్వహించుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఇష్టలేని వ్యక్తులపై వాహనాలపై, రంగులు.రంగుల నీళ్లు చల్లకూడదన్నారు. బైకులపై కార్లతో గుంపులుగా తిరుగుతూ శాంతిభద్రలకు విఘాతం కల్గించవద్దన్నారు. యువత హోలీ పండుగ ఆనంతరం చెరువుల్లో, లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించేసమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యువత తల్లిదండ్రుల పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్దతి తెలియజేయాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో అతివేగం, రాష్ డ్రైవింగ్, త్రిపుల్ డ్రైవింగ్ లాంటికార్యక్రమాలకు యువత మానుకోవాలని సూచించారు. జిల్లాలో ముఖ్యమైన ప్రదేశాల్లో పోలీస్ పికెట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## నేడే ఆనందయ్య జాతర మహోత్సవం..



**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల పరిధిలోని బేగంపేట గ్రామంలోని శ్రీ సంగమేశ్వర ఆలయ సన్నిధిలోని నిర్వహించే ఆనందయ్య జాతర మహోత్సవాలను గ్రామస్తుల ఆధ్వర్యంలో నేడు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ప్రతి యేటా హోలీ పర్వదినాన నిర్వహించే జాతర ఉత్సవాలకు చుట్టు ప్రక్కగా గ్రామాల ప్రజలే కాకుండా,ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు అధిక సంఖ్యలో హజరై పాల్గొంటారు.దైవాంసా సంబంధులైన శ్రీ సద్గురు ఆనందయ్య గ్రామ నడి ఒడ్డున మఠం నిర్మించుకోని ఆవాసం ఉండి,ప్రజలను పట్టి పీడించే మొండి వ్యాధులను నయం చేస్తూ కష్ట సుఖాలకు తోడుగా నిలిచారని పూర్వికులు చెబుతుంటారు.శివభక్తుడు అయిన ఆనందయ్య మఠాన్ని ఆనుకొనే సంగమేశ్వర ఆలయాన్ని నిర్మించి శివలింగాన్ని ప్రతిష్టించి అధ్యాత్మిక ప్రవచనాలు భోధించారని ప్రచారంలో ఉంది.లోక కళ్యాణార్థం మఠంలో సమాధి అయిన శ్రీ ఆనందయ్యను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం హోలీ పర్వదినాన జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆనందయ్య భక్తులు గ్రామస్తులు తెలిపారు.

## రామప్ప చెరువు సందర్శన నిలిపివేత

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** హోళీ వేడుకలను మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం మండలంలోని పాలంపేట గ్రామ శివారులో గల రామప్ప చెరువు పరిసరాలను సందర్శించి పరిశీలించారు. ఎస్. ఐ జక్కుల సతీష్ మాట్లాడారు.హోళి పండుగను పురస్కరించుకొని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించటం నేరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని, ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.ప్రమాదాల నివారణలో భాగంగా రామప్ప చెరువు సందర్శన రెండు రోజులపాటు నిలిపివేస్తునట్టు తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు ఎలాంటి అల్లర్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని సూచించారు. వేడుకలను పురస్కరించుకొని మండలం లో గట్టి బందోబస్త్ చర్యలు ఏర్పాటు చేయనునట్టు పేర్కొన్నారు. అదే విదంగా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో ఈతలు కొట్టేందుకు ప్రజలు వెళ్లోద్దని సూచించారు. ముఖ్యంగా మండలంలో శాంతిభద్రతలకు విఘా తం కలుగకుండా ప్రజలు నడుచుకోవాలని కోరారు. అందరూ సహకరించాలని సూచించారు.

## పారిశుద్ధ్యం, తాగునీటి నిర్వహణపై తనిఖీలు

ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని ఎగ్లాస్‌పూర్, ఆకెనపల్లి, బ్రహ్మణపల్లి గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం, తాగునీటి నిర్వహణ పనులను జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య గురువారం తనిఖీ చేశారు. వేసవిలో ప్రజలకు తాగునీరు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్రజలు అనారోగ్యానికి గురవకుండా పారిశుద్ధ్యం పనులను సక్రమంగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో పర్యటించి ప్రజల ఇబ్బందులను దూరం చేసేందుకు అధికారులు, సిబ్బంది ప్రయత్నించాలన్నారు. డిపిఒవెంట అంతర్గాం ఎమ్పీడీవో బైరి వేణుమాధవ్, ఎపిఒ రమేష్‌లు ఉన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా హోలీ వేడుకలు

ప్రజాపక్షం/గోదావరిఖని : హోళీ పండుగ వేడుకలను ప్రజలకు ఇబ్బంది కలగకుండా జరుపుకోవాలని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. శుక్రవారం హోళీ పండుగను పురస్కరించుకొని రామగుండం కమీషనరేట్ పరిధిలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు. సహజ రంగులు వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, చెరువులు, బావుల్లో స్నానాలు చేయకూడదని, గుంపులుగా తిరుగుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని, అన్నిచోట్ల పోలీసు పెట్రోలింగ్ ఉంటుందని, ఇబ్బందులకు గురిచేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా ఇమ్మడి శ్రీనివాస్

ప్రజాపక్షం /ధర్మపురి:జగిత్యాల జిల్లా ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నూతన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా న్యాయవాది ఇమ్మడి శ్రీనివాస్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో 209 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతన ఎజిపి నియామకం పట్ల బార్‌అసోసియేషన్ అధ్యక్షులు రౌత్ రాజేష్, ఉపాధ్యక్షులు రామడుగు రాజేష్, ట్రెజరీ జజాల రమేష్, స్పోర్ట్స్ సెక్రటరీ బత్తిని ఇంద్రకరణ్,సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, కీర్తిలు హర్షం వ్యక్తం చేశారు.

## కిడ్నీల ఆరోగ్యంపై అవగాహన

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:జగిత్యాల జిల్లా స్థానిక శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ కిడ్నీ దినోత్సవం, జాతీయ నో స్మోకింగ్ డే పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మూత్రపిండాలు, ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని శారీరక వ్యాయమం చేయాలని షుగర్ రక్తపోటును నిరంతరం అదుపులో ఉంచుకోవాలన్నారు. సమతుల్యం ఆహారం తీసుకోవడం చక్కటి జీవన శైలితో కిడ్నీల ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చునిఅన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ శ్రీనివాస్, ఎన్‌సిసి అధికారి లెఫ్ట్‌నెంట్ పి రాజు, డాక్టర్ జివిఆర్ సాయి మధుకర్, గ్రంథ పాలకులు కే సురేందర్, కే శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# బాధ్యతలు చేపట్టిన దేవస్థానం పాలకమండలి



ప్రజాపక్షం / ధర్మపురి:ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం నూతన పాలకమండలి సభ్యులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. పాలకమండలి అధ్యక్షులుగా జక్కు రవీందర్ నియామకం అయ్యారు. ఏడాది కాలం పూర్తి స్థాయి బాధ్యతలతో ధర్మపురి దేవస్థానానికి 13 మందితో కూడిన ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేస్తూ మంగళవారం దేవాదాయ శాఖ కమిషనర్ శైలజారామయ్యర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు దేవాదాయ సహాయ కమిషనర్ నాయిని సుప్రియ ఆలయ ఆవరణలోని శేషప్ప కళావేదికపై 13 మంది కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. జక్కు రవీందర్ అధ్యక్షులుగా నూతన కమిటీలో ఎదులాపురం మహేందర్, బాదినేని వెంకటేష్, బొల్లారపు పోచయ్య, గుడ్ల రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్, మందుల మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, సంబేట తిరుపతి, స్తంభంకాడి గణేష్, వొజ్జల సౌజన్య, అవ్వ సుధాకర్‌తో పాటు ఎక్స్‌అఫిషియో మెంబర్‌గా నేరెళ్ల శ్రీధరాచార్యులు ఉన్నారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, వేదపండితులు రమేష్ శర్మ, నంబి శ్రీనివాస్ చార్యులు, నాయకులు ఎస్. దినేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్ పాల్గొన్నారు.

**ఆలయ అభివృద్ధికి కృషి... జక్కు రవీందర్.**

ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పాలకమండలి నూతన అధ్యక్షులు జక్కు రవీందర్ తెలిపారు. ధర్మకర్తల మండలి, ఆలయ అధికారులు, అర్చకుల సలహాలు సూచనలతో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ విస్తరణకై యజమానులతో చర్చించి భూసేకరణ జరుపుతామని చైర్మన్ రవీందర్ తెలిపారు. గురుతర బాధ్యతలు అప్పగించిన విప్ లక్ష్మణ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ జగిత్యాల జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోవడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుంటుపడిందని ఆరోపించారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని కోరారు.పెండింగ్ లో ఉన్న ఫీసు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలని, టి ఏ ఎఫ్ ఆర్ సి తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో నగర కార్యదర్శి కుంధారపు రాజు, జోనల్ ఇంచార్జ్ నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# 19లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తిచేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలకు ఒకసారి పకడ్బందీగా అప్‌డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్‌లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాధాభాయి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాపై చేసిన ఆరోపణలు అవాస్తవం

### రంగాపూర్ పంచాయతీ కార్యదర్శి సదయ్య

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : చొప్పదండి మండలం కొలిమికుంట భూ వ్యవహారంలో కరీంనగర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు లావణ్య చేసిన ఆరోపణలు అవాస్తవమని పెద్దపల్లి మండలం రంగాపూర్ పంచాయితీ కార్యదర్శి గుమ్మడి సదయ్య ఖండించారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తన భార్య రాజేశ్వరి పేరుపై ఆమె కుటుంబ సభ్యులు కొనుగోలు చేసిన భూమిని మరొకరికి కూడా విక్రయించి పట్టా చేయకుండా అమ్మినవారు నానా ఇబ్బందులు సృష్టించారని తెలిపారు. ఒకే భూమిని ఇద్దరికీ అమ్మి డబ్బులు ఇవ్వడం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. నా భార్య కొనుగోలు చేసిన భూమి వివాదం కోర్టు కేసులో ఉందని చెప్పారు. కోర్టులో కేసు నడుస్తుండగా ఉద్యోగినైన నన్ను బ్లాక్ మెయిల్ చేస్తూ కొందరు వ్యక్తులు డబ్బులు డిమాండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భార్యకు సంబంధించిన భూ వివాదాన్ని కోర్టులో తేల్చుకుంటుందని, అందులో నాకు ఎలాంటి ప్రమేయం లేదన్నారు. కాంగ్రెస్ మహిళా నాయకురాలు కావాలనే తనపై కక్ష్య పూరితంగా కరీంనగర్ నుండి వచ్చి పెద్దపల్లిలో ఫిర్యాదు చేయడంలో మతలబు ఏమిటో అర్థం అవుతోందని అన్నారు. భూ ఆక్రమణపై తనకు సంబంధం లేదని చెప్పారు. తనపై అసత్య ఆరోపణలు చేస్తే వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉచిత డ్రైవింగ్ శిక్షణకు 31 లోపు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హకీంపేట నుండి ఉచిత డ్రైవింగ్ కోర్సులో శిక్షణ కొరకు ఆసక్తి గల బిసి యువతీ యువకులు దరఖాస్తులను మార్చి 31 లోపు సమర్పించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ద్వారా నిరుద్యోగ బిసి యువతీ యువకులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హకీంపేట ద్వారా హెవీ మోటార్ వాహనం, తేలికపాటి మోటార్ వాహనం డ్రైవింగ్ శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.38 రోజులపాటు శిక్షణ ఉంటుందని, శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు పర్మినెంట్ లైసెన్స్ ఉచితంగా అందిస్తామని, అభ్యర్థులకు ఉచిత భోజనం వసతి సౌకర్యం ఉంటుందని అన్నారు. హెవీ మోటార్ వెహికల్ కొరకు 20 నుంచి 45 సంవత్సరాల వరకు, తేలికపాటి మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ కొరకు 18 నుంచి 40 సంవత్సరాల వరకు ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులని తెలిపారు ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు తమ ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం ఆదా ధ్రువీకరణ పత్రం పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు లెర్నింగ్ లైసెన్స్ తో మార్చి 15 నుంచి మార్చి 31 సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లా బిసి అభివృద్ధి కార్యాలయం లో పని వేళల సమయంలో దరఖాస్తులు సమర్పించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నా రు.

# అంగనాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఒ



ప్రజాపక్షం/ముత్తారం:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని గురువారం ఎంపీడీవో సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ అంగన్వాడి సెంటర్ లో స్టాక్ వివరాలను,రికార్డులు కేంద్రానికి వచ్చే చిన్నారుల, బాలింతల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ.. పిల్లల హాజరు శాతం పెంచాలని, వారికి నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తో పాటు తదితరులు ఉన్నారు. ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గుపోసిన ఎంపీడీవో ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో ఇందిరమ్మ నూతన ఇల్లు నిర్మాణానికి గురువారం ఎంపీడీవో ముగ్గు పోసి ఇందిరమ్మ గృహ నిర్మాణం పనులను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు.వారి వెంట ఎంపీ ఓ గోవర్ధన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి తో పాటు తదితరులున్నారు.

# బైక్‌ర్యాలీ



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :మండలంలోని సిపిఎం గొల్లపల్లి శాఖ బైక్‌ర్యాలీ కి సంబంధించిన కరపత్రాన్ని రాజన్నసిరిసిల్లా సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్ విడుదల చేశారు.గురువారం మీడియా ప్రకటనలో తెలుపుతూ మార్చి 16న రాజన్నసిరిసిల్లాలోని నెహ్రూ నగర్ భవాని ఫంక్షన్‌హాల్ లో సీపీఎం పార్టీ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.సమావేశానికి సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్‌వెస్లీ,సీపీఎం పార్టీ కమిటి సభ్యులు స్కైలాబ్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.రాష్ట్రకార్యదర్శిగా తొలిసారిగా సిరిసిల్లాకు వస్తున్న సందర్భంగా వారికి ఘనస్వాగతం పలుకాలని కోరారు.తంగళ్లపల్లి మండలం బ్రిడ్జినుండి వందల సంఖ్యలో బైక్‌ర్యాలీ ఉంటుందని చెప్పారు.కార్యకర్తలు అందరు విజయవంతం చేయాలని సీపీఎం నాయకులు కరపత్రాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో సూరంపద్మ,గొర్రెమల్లేషం,అందెసాయిలు,పిట్టలమల్లేషం,మాచర్ల పాల్గొన్నారు.